




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 4 మే 2025

# పాడి క్లీనర్ అండ్ డ్రయ్యర్ యంత్రాన్ని ప్రారంభించిన

## : రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్





- వరి ధాన్యం ఉత్పత్తి పై ఆరా
- ధాన్యం అమౌంట్ వెంట వెంటనే వేయాలి
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ టెండర్ ఐపోయింది
- పనులు ప్రారంభ మవుతాయి
- 180 కోట్లతో కోహెడ మండలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్
- నీటి సమస్య లేకుండా చూస్తాం

మిగతా 4లో

# బాధిత కుటుంబానికి చెక్కును అందజేసిన

## పోలీస్ కమీషనర్.అనురాధ

- కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అండ.
- బెనిఫిట్స్ త్వరలోనే అందజేస్తాం
- అనారోగ్యం తో మరణించిన
- ఏ ఆర్ కానిస్టేబుల్.డివిఆర్ రాజు

మిగతా 8లో



# పాఠశాలలకు చేరుకున్న ఉచిత నోట్ పుస్తకాలు



సంగారెడ్డి, మేజర్ న్యూస్......పాఠశాల ప్రారంభానికి ముందే విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల సరఫరా పూర్తవుతోంది. సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఇప్పటికే నోట్ పుస్తకాలు చేరుకున్నాయని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు వెల్లడించారు.6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలు ఉచితంగా అందించనున్నట్టు తెలిపారు. "విద్యార్థులు విద్యాసామగ్రిని కోసం వేచిచూడకుండా ముందు నుంచే చర్యలు తీసుకున్నాం," అని ఆయన పేర్కొన్నారు.పుస్తకాలు సమయానికి అందుబాటులో ఉండటంతో, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టేందుకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

# సెంట్రల్ జైలులో ఆకస్మిక తనిఖీ - ఖైదీలతో మాట్లాడిన జడ్జి

కంది, మేజర్ న్యూస్....మండల కేంద్రంగా ఉన్న కంది సెంట్రల్ జైలు శనివారం ఆకస్మిక తనిఖీకి గుర్తైంది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి సౌజన్య స్వయంగా జైలు ప్రాంగణానికి చేరుకొని అక్కడి పరిస్థితులను సమీక్షించారు.తనిఖీ సందర్భంగా జడ్జి వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఖైదీలకు హామీ ఇచ్చారు.జైలులో శాంతి భద్రతలు, పరిశుభ్రతపై జడ్జి సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ తో పాటు ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# శనిగరం విద్యార్థులకు పలువురి అభినందనలు

కోహెడ మేజర్ న్యూస్:పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శనిగరం ఉన్నత పాఠశాలల 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు మొత్తం 54 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి విజయదుందుభి మ్రోగించారు.,గుజ్జుల మని సృజన్ రెడ్డి 552 మార్కులతో





ప్రథమ స్థానంలో,ఠాకూర్ కమలాబాయి 519 మార్కులతో ద్వితీయ స్థానంలో, గుమ్మడి హాసిని 515 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఈ విధంగా అత్యుత్తమ మార్కులు తెచ్చుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సరళ,సీనియర్ ఉపాధ్యాయులు జి.వేణుగోపాల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.శనిగరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కర్ర జయశ్రీ రవీందర్, సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి, తాజా మాజీ ఎంపీటీసీ కొంపెల్లి స్వప్న శశిధర్, ఏఏపిసి చైర్మన్ సిరికొండ శ్యామల,గ్రామస్తులు,తదితరులు విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# అంగన్ వాడి రంగాన్ని ప్రైవేటీకరణ చేయటం వెంటనే విరమించుకోవాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు - ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రం విడుదల**



పటాన్ చెరు మేజర్ న్యూస్....అంగన్ వాడి రంగాన్ని ప్రైవేటీకరణ ఆపాలని, అంగన్వాడీ టీచర్లను, ఆయాలను పర్మనెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు మంగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పటాన్ చెరు పట్టణంలో జరిగిన అంగన్ వాడి టీచర్ల సమావేశం లో ఈ నెల 20న జరిగే సమ్మె కరపత్రం ను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడి రంగాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఈ స్కీమును పూర్తిగా వదిలించుకునే ప్రయత్నం చేస్తుందని, ప్రైవేటీకరణలో భాగంగా ఐసిడిఎస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఐసిడిఎస్ వ్యవస్థను రక్షించుకోవడానికి అనుగుణంగా బడ్జెట్లో తగినంతగా కేటాయింపులు చేయడం లేదని అన్నారు. దేశంలో నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, పేదరికం, గౌరవప్రదమైన వేతనాలు లేకపోవడంతో ఐసిడిఎస్ వ్యవస్థ ను పటిష్టం చేయడం మరింత అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మిక వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తున్నదని ఆరోపించారు. ఇందులో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా అమలును తీవ్రతరం చేసిందని,ఇవి అమలులోకి వస్తే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను హరించబడతాయన్నారు. ప్రభుత్వ రంగాలను పూర్తిగా తుంగలో తొక్కి ప్రైవేటీకరణకు స్వాగతం పలుకుతున్నారని ఆరోపించారు. అంగన్వాడి రంగంలో వస్తున్న వేతనాలు టీచర్లకు,ఆయాలకు ఏమాత్రం సరిపడడం లేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని,అంగన్వాడి రంగంలో వస్తున్న సమస్యల సాధన కోసం మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా యూనియన్ నాయకురాలు శశికళ, కల్పన, యేసుమని, వజ్రమని, రేణుక, నాగలక్ష్మి, శోభ రాణి, విజయలక్ష్మి, ఇతర టీచర్లు పాల్గొన్నారు.

# కామారం లో మాజీ ఎమ్మెల్యే ఆర్ ముత్యం రెడ్డి కి నివాళులు అర్పించిన నేతలు

చిన్న శంకరం పేట మేజర్ న్యూస్ : రామాయంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ రాజయ్యగారి ముత్యం రెడ్డి గారి నాల్గవ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన కామారం గ్రామంలో పలువురు మండల్ నాయకులు ఘన నివాళులు అర్పించారు శనివారం కామారం గ్రామంలో ని ముత్యం రెడ్డి విగ్రహా వేదిక వద్ద తమ కుటుంబ సభ్యులు చిన్న శంకరంపేట పి ఏ సి సొసైటీ చైర్మెన్ రాజయ్యగారి అంజిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పలువురు చిన్న శంకరంపేట మండల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పలువురు నేతలు ఆయన చేసిన సేవలను కొనియాడారు

ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ చైర్మెన్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ గా రామాయంపేట ఎమ్మెల్యేగా మెదక్ రామాయంపేట సమితి అధ్యక్షులు గా మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజుమన్ బ్యాంకు చైర్మన్ది గా తది తర పదవులు చేపట్టి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజా సేవలో ఉమ్మడి మెదక్ జిల్లా లో నిజాయితీ కలిగిన నేతగా గుర్తింపు పొందారాని



వారు తెలిపారు ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కే శ్రీమాన్ రెడ్డి యల్ రామకిష్టయ్య బి ఆర్ ఎస్ నాయకులు కే లక్ష్మారెడ్డి మాజీ ఎ ఎం సి వైస్ చైర్మన్ పాపయ్యగారి రాజిరెడ్డి కామారం తాజా మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి యాదవ్ ఆర్ వెంకటరెడ్డి ముదిరాజ్ సంఘం నాయకులు బండ్ల రాములు గడిల సత్యం తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శనివారం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి పెద్దమ్మ తల్లి ఆలయ ఆరవ వార్షికోత్సవంలో భాగంగా మూడవరోజు ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు ఆయనను శాలువాతో





సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆరవ వార్షికోత్సవంలో భాగంగా మూడు రోజులపాటు అమ్మవారికి అభిషేక, హోమ కార్యక్రమాలు నిర్వహించి పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా కోర్టు ఏర్పాటుకు భవనాన్ని పరిశీలించిన మెదక్ జిల్లా న్యాయమూర్తి నీలిమ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేయనున్న కోర్టు ఏర్పాటుకు గత రెండు సంవత్సరాల నుంచి కాలయాపన జరుగుతుంది. అప్పటి జిల్లా న్యాయమూర్తి భవనాలు సరిగా లేవని కాలయాపన జరిగింది. ఇటీవల తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో భవనాన్ని జిల్లా న్యాయమూర్తికి దృష్టికి తీసుకువెళ్లగా అప్పటి జిల్లా న్యాయమూర్తి సానుకూలంగా స్పందించడంతో బదిలీలో భాగంగా బదిలీ కావడం వల్ల కొత్తగా వచ్చిన మెదక్ జిల్లా న్యాయమూర్తి నీలిమ శనివారం ఎంపీడీవో భవనాన్ని పరిశీలించారు. 15 రోజులలో భవనాన్ని సాధనం చేయాలని సూచించారు. తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయాన్ని నూతనంగా మార్కెట్ యార్డ్ నిర్మించిన రెండవ అంతస్తులు మారుస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి. తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి. తాసిల్దార్ విజయలక్ష్మి. ఎంపీడీవో శేషాద్రి ఎస్సై పి ఆర్ ఏ ఏ ఈ మధు . ఆర్ ఐ ప్రేమ్ కుమార్ . అడ్వకేట్ లో శ్రీనివాస్.అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని శౌకత్ పల్లి గ్రామానికి చెందిన మామిడాల ఎల్లవ్వ (126) ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి, 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాజు నాయక్, సూరమల్లేశం, లు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ సంగు స్వామి,భాస్కర్,లింగం,తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని జడ్ చెరువు తండా గ్రామంలో జగదాంబ సేవలాల్ మహారాజ్ ఆలయ 7వ వార్షికోత్సవంలో భాగంగా గిరిజన లంబాడి సోదరుల ఆధ్వర్యంలో ఆలయంలో అభిషేక కార్యక్రమాలు చేపట్టి భోగి బండార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మోహన్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ నిర్వాహకులు ఆయన ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం భవాని సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవ వేడుకలను తండావాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారన్నారు. ఆ సేవాలాల్ కృపతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బాల్య మహారాజ్, మంగ్య మహారాజ్, తండావాసులు రాజు నాయక్, మంగ్య నాయక్,మైను, రాజేష్,సంగ్య,రవి,సోమ్లా, లోక్య, మంగిత్య,తార సింగ్, మహారాజు, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడిగా శ్రావణ్ కుమార్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడిగా బండల శ్రావణ్ కుమార్ నియామకమయ్యారు.. ఈ సందర్భంగా శనివారం పేట బిజెపి కార్యాలయంలో నూతన అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పెద్ద శంకరంపేట మండలంలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.. తనపై నమ్మకం ఉంచి తనను పేట మండల బిజెపి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి. మెదక్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్. పేట మండల మాజీ బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఆయన వివరించారు.

# పైలెట్ ప్రాజెక్టుకు ఎంపికైన కొండాపూర్ మండలం

## : కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్

కొండాపూర్ మేజర్ న్యూస్: ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరించి భూభారతి ఏర్పాటు చేసింది అందులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలం పైలెట్ ప్రాజెక్టు కింద . ఎంపికైనందుకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి ఎంతో ఉ పయోగపడుతుంది తెలిపారు. మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాల దీర్ఘకాలిక భూ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద కొండాపూర్ మండలం ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ జిల్లా మంత్రివర్యులు దామోదర్ రాజన ర్సింహ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లకు ప్రభుత్వానికి అధికారులకు



ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# భూ సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం

## - పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైనందుకు భూ సమస్యలను రైతులు సద్వినియం చేసుకోవాలి : తహసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్: భూ భారతి కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడం జరిగింది. అందులో భాగంగా తేదీ 05-05-2025 సోమవారం నుండి ఉ దయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామస్థాయిలో భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.అట్టి దరఖాస్తులను భూభారతి Act, 2025 ప్రకారం సమస్యలు పరిష్కరించబడును. మీకు అందించిన షెడ్యూల్ ప్రకారం ఆ గ్రామాలలో అ ఆ తేదీలలో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి. రైతులు సంబంధించిన భూ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ అశోక్ తెలిపారు

జతపరచవలసిన వివరాలు

1. పట్టాదారు పాత పాస్ బుక్
2. కొత్త పాస్ బుక్
3. రిజిస్టర్ డాక్యుమెంట్
4. కోర్టు ఉత్తర్వులు
5. ఆధార్ కార్డు
6. ఇతర ఏమైనా భూమికి సంబంధించిన పత్రాలు జిరాక్స్ కాపీలు దరఖాస్తుతో జతపరచలని తెలిపారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలో గల అవుసుల కుంట కు సంబంధించిన విలువైన శిఖం భూమిలో క్రీడం పార్కు పక్కన అక్రమంగా జరుగుతున్న ఇంటి నిర్మాణం పనులను మున్సిపల్ అధికారులు అడ్డుకోని పనులను ఆపివేయించారు. సదరు స్థలంలో కట్టడాలపై ఫిర్యాదులు రావడంతో పనులు అపామనీ, ఆ స్థలాన్ని రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులతో కలిసి సర్వే చేయించి శిఖం స్థలం అని తేలితే అన్ని అనుమతులను రద్దుచేస్తామని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు. 447 సర్వేనంబరు కు సంబంధించిన శిఖం భూమి నివాస గృహాలకు అనుకోని ఉండడం,చాలా విలువ కలిగిన స్థలం కావడంతో కొందరు స్తానిక పెద్దలు ఆ భూమిపై కన్నేశారు. పక్కనున్న ప్రైవేటు స్థలం నంబరును చూపించి శిఖం భూమిపై అమ్మకాలు చేపట్టారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఇట్టి భూమిలో కట్టడాలు మొదలుకాగా ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు సర్వే జరిపి శిఖం భూమి కబ్జా జరిగిందని తేలడంతో అధికారులు భూమి చుట్టూ హద్దురాళ్లు పాతి స్థలంలో హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటుచేశారు. మున్సిపల్ అధికారులు ఈ స్థలంలో క్రీడం పార్కును ఏర్పాటుచేసి పక్కన కొద్ది స్థలాన్ని వదిలేశారు. ఇపుడు వదిలేసిన స్థలంలో ఓ వ్యక్తి బోరు వేసి,అన్ని అనుమతులు ఉన్నాయంటూ ఇంటి నిర్మాణం పనులు మొదలు పెట్టాడు. గతంలో ఇదే వ్యక్తి కట్టడం పనులు చేపడితే అప్పటి రెవెన్యూ అధికారి అధికారులు పనులను అడ్డుకున్నారు. కొన్నాళ్లపాటు ఆపిన పనులను మళ్ళీ మొదలు పెట్టడంతో మున్సిపల్ అధికారులు పనులు ఆపేశారు. పట్టణంలో విలువైన శిఖం భూమి కబ్జాకు గురవుతుంటే చర్యలు చేపట్టవలసిన రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. అవుసుల కుంట కు సంబంధించిన శిఖం భూమి రికార్డు ప్రకారం 3.20 ఎకరాల భూమి ఉ ండాలి.కానీ పెద్ద మనుషుల అండదండలతో కబ్జాదారులు ఆక్రమించుకోవడంతో ప్రభుత్వ భూమి అంతకంతకు తగ్గిపోతుంది.సర్కారు భూమిని కాపాడవలసిన అధికారులు బాధ్యతను విస్మరించి కబ్జాదారులతో కుమ్మక్కయి చూసి చూడనట్లు చోద్యం చూస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు. చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. దీనితో అవుసుల కుంట






శిఖం భూమి అంతకంతకూ మాయమవుతోంది.గతంలో ఈ భూమిని సర్వే చేపట్టిన సమయంలో ముఖ్యమైన అధికారులకు,కొందరు పెద్దలకు పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందువల్లనే బహిరంగంగా ప్రభుత్వ స్థలంలో బోర్లు వేసి, యదేచ్ఛగా ఇంటి నిర్మాణం పనులు జరుగుతుంటే అడ్డుకోవలసిన రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు మెతక వైఖరి అవలబిస్తున్నారు. కట్టడాలు జరుపుతున్న స్థలం ఎవరిదన్న విషయంపై పకడ్బందిగా సర్వే జరిపి కుంట శిఖం భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించాలని స్తానికులు జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డిని వివరణ అడగగా ప్రభుత్వ భూమిలో ఎవరు కట్టిన ఆర్డీ స్థలంలో ఇల్లును. ఖాళీ స్థలం కానీ. రెవెన్యూ అధికారులు ద్వారా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి స్థలంలో ఎవరు ఇల్లు కట్టిన జెసిపి సాయంతో కూల్చేస్తాం .పర్మిషన్ తీసుకున్న పర్మిషన్ కూడా రద్దు చేస్తాం ఆయన తెలిపారు.

# అల్లాపూర్ గ్రామంలో కొనసాగుతున్న జాతర మహోత్సవాలు

## : బీరప్ప స్వామికి ఘనంగా బోనాల ఊరేగింపు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ జాతర మహోత్సవాల్లో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా బీరప్ప దేవునికి బోనాల ఊరేగింపు నిర్వహించారు. గొల్లబీర్ల ఒగ్గుకథ కళాకారులు వేషాలు ధరించి డోలు వాయిద్యాలతో ఆటపాటలు నిర్వహించడం అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలందరూ గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ బీరప్ప స్వామి దేవాలయం వరకు బోనాలతో ఊరేగింపు నిర్వహించి స్వామి వారికి సమర్పించారు.ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఉదయం నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలతో పాటు గొల్ల కురుమ సంఘం సభ్యులు, వివిధ గ్రామాల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు బీరప్ప దేవుని కళ్యాణ మహోత్సవం**

అల్లాపూర్ గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతర మహోత్సవాలలో భాగంగా బీరప్ప స్వామి కామరతిదేవుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 4న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, గొల్ల కురుమ సంఘం సభ్యులతోపాటు పలు గ్రామాల బంధువులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఈనెల 5న రాయికోడ్ ఆత్మ కమిటీ సమావేశం

## : చైర్మన్ కచూర్ రావు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ డివిజన్ లోని,వట్పల్లి, రాయికోడ్ , మునిపల్లి మండలాల ఆత్మ బ్లాక్ స్థాయి సమావేశాన్ని ఈనెల 5న నిర్వహించనున్నట్లు చైర్మన్ కచూర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఆత్మ కమిటీ సభ్యులందరితో పాటు వ్యవసాయ శాఖ డివిజన్ ఏ డి ఏ, డివిజన్ పరిధిలోని ఏవోలు, ఏఈవోలు పాల్గొంటున్నట్లు చెప్పారు.ఉదయం 10:30 గంటలకు రాయికోడ్ లోని రైతు వేదికలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆత్మ యొక్క లక్ష్యాలు, ఉద్దేశాలు,పత్తి పంట యాజమాన్య పద్ధతి,ఫార్మర్ రిజిస్ట్రీ,రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు,నాణ్యమైన విత్తనాలు,రైతన్నకు నేస్తం.వీటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.మొట్టమొదటి సారిగా నిర్వహించనున్న ఈ సమావేశానికి మూడు మండలాలలోని ఆత్మ కమిటీ సభ్యులతో పాటు రైతులందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన

## : దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక సి ఎస్ ఆర్ క్యాంపు కార్యాలయంలో అనారోగ్య కారణాల వల్ల ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన బాధితులు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు శనివారం రోజున చెక్కులు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. తన ప్రత్యేక సిఫారసులతో 9 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 2,80.000/- రూపాయల చెక్కులను శ్రీనివాస్ రెడ్డి స్వయంగా పంపిణీ చేశారు. ప్రజలకు అన్ని విధాలుగా తోడుగా నిలుస్తూ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న శ్రీనివాస్ రెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి క్లీనర్ అండ్ డ్రయ్యర్ యంత్రాన్ని ప్రారంభించిన
## : రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్

◆ వరి ధాన్యం ఉత్పత్తి పై ఆరా ◆ ధాన్యం అమౌంట్ వెంట వెంటనే వేయాలి ◆ ఇంటిగ్రేటెడ్ స్కూల్ టెండర్ ఐపోయింది
◆ పనులు ప్రారంభ మవుతాయి ◆ 180 కోట్లతో కోహెడ మండలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ◆ నీటి సమస్య లేకుండా చూస్తాం



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ధాన్యం తరలింపు వాహనాల ఇబ్బంది లేకుండా చూసుకోవాలని , రైతులకు ధాన్యం పేమెంట్ వెంటవెంటనే పడేలా జాగ్రత చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం రోజున జిల్లా పరిధిలోని కొహెడ మండలంలోని శనివారం గ్రామంలో ఆటోమేటిక్ పాడి డ్రయ్యర్ క్లీనర్ అధునాతన యంత్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ వరి ధాన్యం కొనుగోలు ఉన్న ప్రాంతంలో ఈ యంత్రాలు అందిస్తున్నామని అన్నారు. శనిగరం ప్రాజెక్ట్ దగ్గర ఉండడంతో ఇక్కడ వరి ధాన్యం ఉత్పత్తి అధికంగా ఉంటుందన్నారు.



శనిగరం ప్రాజెక్ట్ కాలువలు పూడిక తీస్తే వరి అధికంగా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందని,ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటిగ్రేట్ స్కూల్ టెండర్ ఐపోయిందనీ పనులు కూడా ప్రారంభం అవుతున్నాయన్నారు. 180 కోట్లతో కోహెడ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మంచి నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కొత్త యంత్రాలు కాపాడుకోవడానికి 5 లక్షలతో షెడ్డు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అకాల వర్షాలు వల్ల రైతులకు ఇబ్బంది కలగకుండా తాటిపత్రులు ఇస్తామన్నారు. తేమ శాతం మంచిగా ఉంటే త్వరగా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళా సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. వంటి మామిడి దగ్గర వెజిటబుల్ మార్కెట్ మాదిరి శనిగరం వద్ద చేపల మార్కెట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఫిష్ మార్కెట్ వచ్చి పోయే వారు కొనుక్కునేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫిషరీస్ సంఘాలు అక్కడే చేపలు అమ్ముకోవాలన్నారు. మహిళా సంఘాల తరుపున రైస్ మిల్ ఇవ్వాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు రైస్ మిల్ ఇవ్వాలని పరిశీలన ఉందన్నారు. అలాంటిది ప్రారంభమైతే మొదట ఇక్కడే రైస్ మిల్ ప్రారంభిస్తామన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
## : మండల విద్యాధికారి వెంకటేశం

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాలను ఆయన ప్రారంభించారు . అనంతరం మాట్లాడుతూ 15 రోజుల పాటు స్టిచ్చింగ్. యోగ ఆటలు పాటలు.. డ్రాయింగ్ డ్రాయింగ్ తదితర అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ సత్య కుమార్




సిద్ధిరాములు సుధీర్ ఎం ఆర్ సి సిబ్బంది సంపత్ రెడ్డి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గం మండల్ మద్వార్ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు సర్దార్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ దిగంబర్ రెడ్డి మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -అన్నదాతలకు అవగాహన కార్యక్రమం

రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడానికి వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో ఈ నెల ఐదో తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఆరు రైతు వేదికల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోని రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలను అవగాహన పరచడంతో పాటు అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు మరియు రకాల పై శిక్షణతో పాటుగా ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి, చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ నెల 5వ తేదీన రైతు వేదిక రాయలాపూర్ గ్రామం రామాయంపేట మండలం నందు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి రామయంపేట పరిధిలోగల రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శోభారాణి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం రాయలాపూర్ రైతు వేదికకు విచ్చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

# జల సంపద పరిరక్షణలో మరో అడుగు
## నీటి ట్యాంకుల పరిశీలన
### అతి త్వరలో మంచినీటి సరఫరా ప్రారంభం చేయనున్న ఎమ్మెల్యే





అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ పట్టణ పరిధిలోనీ బంధం కొమ్ము, కృష్ణ బృందావన కాలనీ లో తాగునీటి సమస్య తో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే 10 కోట్ల రూపాయల ఖర్చుతో 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ ను అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రజా ప్రతినిధులు జలమండలి అధికారులతో కలిసి రిజర్వాయర్ను ఆయన దగ్గరుండి పరిశీలించారు,
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల క్రితం వరకు అమీన్ పూర్ పట్టణ పరిధిలో నిత్యం మంచినీటి కొరత తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆయన తెలిపారు. 2014 నుండి నేటి వరకు ప్రణాళిక బద్ధంగా నూతన రిజర్వాయర్లు నిర్మిస్తూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నేపథ్యంలోనే బంధం కొమ్ములో 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో 10 కోట్ల రూపాయలతో 8 కిలోమీటర్ల పైప్ లైన్ సామర్థ్యంతో 30 వేల మంది జనాభాకు మంచినీరును అందించేందుకు రిజర్వాయర్ను నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. అతి త్వరలోనే రిజర్వాయర్ని ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, జలమండలి జిఎం సుబ్బరాయుడు, నాయకులు గోపాల్ ఉపేందర్ రెడ్డి రాజు మల్లేష్ యూసు ఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- చివరి గింజ వరకు ప్రభుత్వం తీసుకుంటుంది రైతులు ఆదర్శ పడొద్దు ఎట్టి
- పరిస్థిత ఎల్లో దళాలను నమ్మి మోసపోవద్దు
- పిఎసిఎస్ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

: ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : మండలంలోని దండుపల్లి మండలంలోని పిఎసిఎస్ రెండు కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు చౌరస్తాలో రైతులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుభ్రపరచిన వరి ధాన్యాన్ని సెంటర్లకు తీసుకురావాలని కొనుగోలు కేంద్రాల వద్ద మ్యాచర్ వచ్చిన వెంటనే రైతులకు మౌలిక మంచినీరు రైతులకు కావాల్సిన సదుపాయాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. అమాలి కూలీలకు కూడా ఉదయం సాయంత్రం పని చేస్తున్నారని మధ్యాహ్నం సమయంలో ఎండలు బాగా ఉండటం వల్ల సాయంత్రం అమాలి కూలీలు చాలా పని చేస్తున్నారని ఆయన తెలిపారు. అమాలి కూలీలు ధాన్యం కుప్పలు నింపగానే ఎప్పటికప్పుడు వాహనాలను సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సంపత్. ఆర్ ఐ దీక్షిత్. అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....వేసవి లో భానుడి ప్రతాపం రోజు రోజుకి తీవ్రరూపం దాల్చి ప్రజలను అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్న నేపథ్యంలో వేసవికాలం ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయట పనికి వెళ్లే వాళ్లే కాదు.. ఇంట్లో ఉండే వృద్ధులు, పిల్లలు కూడా వడదెబ్బకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని ఈ సందర్భంగా కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే.. ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశం ఉంటుందని, వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే, శరీరానికి తగినంత నీరు అందించడం, ఎండ తగలకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవడం,తేలికైన దుస్తులు ధరించడం, మధ్యాహ్నా వేళలో బయటకు వెళ్లకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లవలసివస్తే గొడుగు , వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం ముఖ్యం. వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు:శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోండి:వేసవిలో శరీరానికి తగినంత నీరు అందించడం చాలా అవసరం. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి, ముఖ్యంగా చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు వంటివి.ఎండలో ఎక్కువసేపు ఉండటం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి వడదెబ్బ తగలవచ్చు. కాబట్టి, నీడలో ఉండటం, టోపీ, గొడుగు వంటివి ఉపయోగించడం, సూర్యరశ్మిని నిరోధించే దుస్తులు ధరించడం మంచిది.తేలికైన దుస్తులు ధరించండి: వేసవిలో తేలికపాటి వస్త్రాలను ధరించడం మంచిది. రంగుల దుస్తులను ధరించడం వల్ల సూర్యరశ్మి శరీరంపైకి ఎక్కువగా పడుతుంది.మధ్యాహ్నా వేళలో ఎండ చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ఆ సమయంలో బయటకు వెళ్లడం మంచిది కాదు. వీలైతే ఉదయం, సాయంత్రం గాలి చల్లగా ఉన్నప్పుడు బయటకు వెళ్లడం మంచిది.

వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోండి:వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, వాంతులు, మైకము, అధిక జ్వరం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం) కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

పిల్లలు వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ: పిల్లలు వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు. వీలైనంతవరకు ఇంట్లోనే ఉంచడం మంచిది.మందులు సక్రమంగా తీసుకోండి: ఏదైనా మందులు తీసుకుంటున్నట్లయితే, డాక్టర్ సూచనల ప్రకారం మందులు తీసుకోవడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు.

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

## : నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం : కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... నేడు జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. మధ్యాహ్నాం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్ననీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు.జిల్లాలో 3,320మంది పరీక్షకు హాజరు కానున్నారు.సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు . అందులో ఐ ఐ టి కంది లో 1,2 పరీక్షా కేంద్రాలు , తార ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి 1 పరీక్ష కేంద్రాన్ని,జేఎన్టీయూ సుల్తాన్పూర్ లో 1,2 పరీక్షా కేంద్రాలు, కేంద్రీయ విద్యాలయం ఎద్దు మైలారంలో 1 పరీక్ష కేంద్రాన్ని,గవర్నమెంట్ హై స్కూల్ శివాజీ నగర్ లో 1 పరీక్ష కేంద్రం, మెత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు.అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నాం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు.

పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లను, ఇతర ఎలాంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు అక్కడే పెన్నులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని అన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.

# త్వరలో ఉస్మాన్ నగర్ రిజర్వాయర్ ప్రారంభం

### : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- నూతన రిజర్వాయర్ తో 27,497 ఇళ్లకు మంచినీటి సరఫరా**

**- 30 కోట్ల ఖర్చు.. 20 కిలోమీటర్ల పైపులైన్**



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : శర వేగంగా విస్తరిస్తున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో మంచినీటి కొరతను తీర్చేందుకు శాశ్వత ప్రాతిపదికన నిర్మించిన నూతన రిజర్వాయర్ ను అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 60 లక్షల లీటర్ల సామర్థ్యంతో 20 కిలోమీటర్ల పైపులైన్ తో నిర్మించిన రిజర్వాయర్లను శనివారం ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నూతన రిజర్వాయర్ ద్వారా ఉస్మాన్ నగర్ పరిధిలోని 55 కాలనీలకు మంచినీటి సరఫరా అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికి రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నూతన రిజర్వాయర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా విద్యుత్తు, మంచినీరు అంతరాయం లేకుండా అందించినప్పుడే మరిగైన ప్రజా పాలన అందించినట్లు అవుతుందని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తమకు ప్రజలు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్బరాయుడు, డీజీఎం లు చంద్రశేఖర్, శిరీష, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కమిషనర్ సంగారెడ్డి, స్థానిక నాయకులు ఉమేష్, రవీందర్ రెడ్డి, నరసింహ, శ్యామ్ రావు, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2025-నీట్ పరీక్ష కేంద్రాల పర్యవేక్షణ

**- నీట్ పరీక్ష వ్రాయనున్న 487 మంది అభ్యర్థులు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి: మే 4వ తేదీన మధ్యాహ్నాం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న లిజాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025లి కు జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని అదనపు ఎస్పీ మహేందర్, నీట్ పరీక్ష సిటీ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ , డీఎస్పీ ప్రసన్నకుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, పర్యవేక్షించారు.

ఈ నేపథ్యంలో తరగతి గదులను తనిఖీ చేసి, నిఘా నేత్రాల (సీసీ కెమెరాలు), జామర్ల పనితీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.366 మహిళా అభ్యర్థులు, 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం -487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు.అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. తరగతి గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తరగతి గదుల్లో ఎక్కడా కూడా ఎటువంటి కాగితం ఉండటానికి వీల్లేదని ఆదేశించారు.

అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతను అమలు చేయాలని, ప్రతి అభ్యర్థిని నిశితంగా పరిశీలించాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అభ్యర్థులకు కలెక్టర్ కీలక సూచనలు.పరీక్ష రోజున (మే 4) ఉదయం 11 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, 1:30 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్ లను మూసివేస్తారన్నారు. అభ్యర్థులు బూట్లు ధరించకూడదని,, మహిళా అభ్యర్థులు అవసరంలేని ఆభరణాలు ధరించవద్దని, హాండ్ కర్చీఫ్, మొబైల్ ఫోన్లు, వాచ్, బెల్ట్, పెన్, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే పరీక్ష అడ్మిట్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, దానిపై గల పరీక్ష కేంద్రం వివరాలను సరైన విధంగా సరి చూసుకోవాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని దళిత యువకుడిపై

**మతోన్మాద శక్తుల దాడి సరికాదు**

**: ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి.**

దేవుడినీ అవమానించిన యువకుడ్ని పోలీసులకు అప్పగించాలి

మతిస్థిమితం లేని యువకుడి బట్టలు ఊడదీసి కొడుతూ ఊరేగించిన వారిపై తగు చర్యలు చేపట్టాలి.

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో దేవుడి విగ్రహాన్ని అవమానించాడని ఎల్లదాస్ నగర్ కు చెందిన మతిస్థిమితం లేని దళితుడైన అజయ్ అనే యువకుడి పై మతోన్మాద శక్తులు దాడి చేయడం సరికాదు.దేవుడి విగ్రహాన్ని అవమానిస్తే వెంటనే సదరు యువకున్ని పోలీసులకు అప్పగించాలి, కానీ యువకుడిని తాళ్లతో కట్టివేసి కొట్టడమే కాకుండా ప్రధాన రహదారిపై ఊరేగిస్తూ బట్టలు ఊడదీయడం దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు .


వందేమాతరం అంటేనే దేశంలో ఉండాలని మతోన్మాద శక్తులు నినాదాలు చేయడం అభ్యంతరకరమన్నారు.వేచరేణి గ్రామంలో జరిగిన ఘటనపై పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని దాడికి పాల్పడిన మతోన్మాద శక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ సర్కారు పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా ఆగమైపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు..

# 'మైనంపల్లి' చొరవతో..పవర్ బోర్ మరమ్మతు:వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద పాడై పోయిన పవర్ బోర్ కు శనివారం మరమ్మతు పనులను పూర్తి చేశారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఈ పనులను కాంగ్రెస్ నాయకులు, స్థానికు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ అధ్య క్షుడు పోతుల వినోద్ యాదవ్, భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంద భాస్కర్ లు మాట్లాడుతూ...భరత్ నగర్ లో గత కొద్ది నెలల క్రితం పవర్ బోరు పాడై పో యింది. ఈ సమస్యను ఎవ్వరూ పరిష్కరిం చక పోవడంతో స్థానికులు అందరూ వెళ్లి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిశామన్నారు. అసలే మురికి వాడ , పేద మధ్య తరగతి ప్రజలు అధికంగా ఉండే బస్తి భరత్ నగర్. ఎండాకా లం కావడంతో స్థానికుల వినతి మేరకు మైనంపల్లి వెంటనే స్పందించి జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో మాట్లాడటంతో ఈ రోజు పవర్ బోరు మరమ్మతులు ప్రారంభించారని సంతోషం వెలిబుచ్చారు. పాడై పోయిన పవర్ బోరును వినియోగంలోకి తీసుకుని రావడంతో కాలనీ వాసులు అందరం మైనం పల్లి హన్మంతరావుకు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలువు తున్నామని చెప్పారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంక న్న,చందు, సలీం, మల్లేష్, చరణ్, ప్రేమ్, కాల నీ వాసులు నాగేశ్వరరావు, లక్ష్మణ్, నాగరాణి ,కమల, కాంతమ్మ, విజయలక్ష్మి, పుష్ప, పావ ని తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలో ప్రభజంను సృష్టించిన గుడిమల్కాపూర్‌లోని న్యూజెన్ హైస్కూల్ విద్యార్థిని -విద్యార్థులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ శివబాగ్‌లోని ప్రముఖ విద్యా సంస్థ అయిన న్యూజెన్ హైస్కూల్ విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో సరికొత్త ప్రభంజనాన్ని సృష్టించి,మరోసారి తమ సత్తాను చాటి చెప్పారు. ఈసారి జరిగిన పరీక్షలో న్యూజెన్ హైస్కూల్ విద్యార్థులు ఏకంగా 99.5 శాతం మేరకు ఉత్తీర్ణులై పాఠశాలకే ఎంతో వన్నెను తీసుకువచ్చారు. ఇక్కడి పాఠశాలనుంచి యోషిత్ అనే విద్యార్థి ఈ పరీక్షలో ఏకంగా 577/600 అత్యధికంగా మార్కులు సాధించి,స్కూల్ టాపర్‌గా నిలిచారు. బాలికల్లో విద్యార్థిని శివానీకూడ 573/600 మార్కులు సాధించి స్కూల్ రెండో టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాపూరి రవికుమార్,ప్రిన్సిపాల్ కాపూరి శ్వేతాలు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రతిసారి ఉత్తమ ఫలితాలను సాధిస్తుందని,ఈసారికూడ స్కూల్ టాపర్‌గా 577/600,573/600 నిలిచారని,99.5శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయి ఉత్తమ ఫలితాలను సాధించారని,ఈసారి జరిగిన పరీక్షలో తమ పాఠశాలనుంచి 77 మంది 500కుపైగా మార్కులు సాధించి, సరికొత్త రికార్డును సృష్టించి,తమ పాఠశాల పేరు,ప్రతిష్టలను నిలబెట్టినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన, విద్యార్థిని,విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రవికుమార్,ప్రిన్సిపాల్ శ్వేతాలు ప్రత్యేకంగా వారిని ఘనంగా సత్కరించి, మిఠాయి తినిపించి,అభినందనలు తెలియజేశారు. న్యూజెన్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించిన వారిలో యోషిత్ (577),శివాణి (573),సృజన (572),మిశిత (571),ఎన్. షర్మిల (570),భాను ప్రసాద్ (570),పి. మీనాక్షి (567), భువనశ్రీ(567),బిజయలక్ష్మి (566),అభినవ్ (565),సంకీర్తన (564),సాయి నిషాంత్ (561)సాధన (561),వరుణ్ (559),జీవన (558)లు నిలిచారని వారు తెలిపారు.

## మియాపూర్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, కృాఎష్ణ సాయి ఎనక్లేవ్, జనప్రియ వెస్ట్ సిటీ,ప్రశాంత్ నగర్, న్యూ ప్రశాంత్ నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 28 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు బిటి రోడ్ల నిర్మాణం పనులకు కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృాఎద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్‌లో నటి అనన్య నాగళ్ల సందడి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరం లోని ఇనార్బిట్ మాల్లో వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ టాలీవుడ్ నటి అనన్య నాగళ్ల హాజరై, ఈవెంట్కు మరింత ఆకర్షణను జోడించారు. గోల్డ్ బార్ ఛాలెంజ్ అనేది బలం, నైపుణ్యాన్ని పరీక్షించే ఒక ఆట, ఇందులో పాల్గొనేవారు నిర్ణీత సమయంలో ఒక చేతితో లాక్ చేయబడిన బాక్స్ నుండి బంగారు బార్ను బయటకు తీయాలి. ఈ ఈవెంట్లో పాల్గొన్నవారు తమ నైపుణ్యాలను ప్రదర్శించి, ఉత్సాహంగా పోటీపడ్డారు. విజేతలకు నగదు బహుమతులు, ఆకర్షణీయమైన బహుమానాలు లేదా ఇతర ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. అనన్య నాగళ్ల మాట్లాడుతూ, ఈ గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ చాలా ఉత్తేజకరంగా ఉంది. పాల్గొనేవారి ఉత్సాహం, నైపుణ్యం చూసి ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపడమే కాక, వినోదాన్ని కూడా అందిస్తాయి, అని అన్నారు. ఇనార్బిట్ మాల్లో జరిగిన ఈ ఈవెంట్కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, ఉత్సవ వాతావరణంలో పాల్గొన్నారు. వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ హైదరాబాద్లో వినోదం, ఉత్సాహం నిండిన ఒక గొప్ప కార్యక్రమంగా నిలిచింది

# పాలాభిషేకం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కుల గణనతో మరో సంచలన చరిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోది చిత్ర పటానికి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో బీజేపీ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులతో కలిసి ★పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ★ఓబీసీ మొర్చ జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ పూస రాజు గారు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు.భారత దేశాన్ని ప్రపంచంలో అభివృాఎద్ధి చెందిన దేశంగా నిలపాలన్నదే ప్రధాన నరేంద్ర మోది వికసిత భారత్ యొక్క ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగా జన గణన తోపాటు కులగణన నిర్ణయం తీసుకోవడం అన్నారు పూస రాజు అనంతరం ఎ. వినయ్ కుమార్ గారు మాట్లాడుతూ, త్వరలో జరగనున్న జన గణన తో పాటు కుల గణన చేపట్టాలన్న నిర్ణయం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకున్న మరో చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. కాంగ్రెస్ మాదిరిగా కాకుండా పాలనలో మెరుగైన అభ్యున్నతి, ప్రజా శ్రేయస్సుకు పెద్ద పీట వేసిన మోది కి కేంద్ర ప్రభుత్వానికి,వెనకబడిన వర్గాల ప్రజల తరఫున హృాఎదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసారు. కార్యక్రమంలో ★బిజెపి సీనియర్ నాయకులు టి. గోపాల్,రత్న సాయి చంద్,శ్రీకాంత్, దామోదర్, రాజు,సత్తి రెడ్డి, వాణి శాస్త్రి,శ్రీనివాస్ యాదవ్,ప్రకాష్ యాదవ్, శివ కుమార్,శ్రీనివాస్, సాయి కుమార్,జ్ఞానేశ్వర్,నీరజ్, సంయుక్త రాణి, కృాఎష్ణ వేణి మరియు పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య



కొంపల్లి, మేజర్న్యూస్ః పలు సమస్యల కారణంగా జీవితంపై విరక్తి చెంది భీంపల్లి వంశీకృాఎష్ణ(26) అనే యువకుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం పేట్బషీరాబాద్ పీఎస్ పరిధిలోని అంగడిపేట్లో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృాఎతుడు వంశీకృాఎష్ణ స్వస్థలం శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వచ్చి కరెంటు పనులు చేస్తూ అంగడిపేట్లో నివాసముంటున్నాడని, మృాఎతుడు గత ఏడాది క్రితం ఓ కేసులో జైలుకు వెళ్లి రావడం జరిగిందని, దీంతో పాటు పలు ఇతర కారణాల వల్ల మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం ఇంట్లోని దూలానికి ఎరుపు రంగా చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సమ్మెకు సిద్ధం : ఆర్టీసీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ వన్ డిపో కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమ్మెకు సిద్ధమంటూ నినాదాలతో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసి చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం మేనేజ్మెంట్కు ప్రభుత్వానికి ఎన్నిసార్లు మెమోరాండం ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదన్న ఉద్దేశంతోనే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ప్రకటించడం జరిగింది. అందులో భాగంగానే డిపో డిపో తిరుగుతూ కార్మికులని ఏకం చేస్తూ కార్మికుల సమస్యలపై పోరాటం తప్పదు అనేటువంటి నినాదాలతో సాగడం జరుగుతుంది కార్మికుల సమస్యలు మేనేజ్మెంట్ గాని అటు ప్రభుత్వంగానే స్పందించడం పోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రతి డిపోలో వందలాదిగా కార్మికులు సమ్మెకు సిద్ధమని యూనియన్ లకు అతీతంగా ముందుకు వస్తున్నారని వెంకన్నగారు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారని అన్నారు జేఏసీ కో కన్వీనర్ సుద్దాల సురేష్ మాట్లాడుతూ కార్మికులకు పని భారం పెరిగిందని,ఆర్టీసీలో 16,500 మంది రిటర్మెంట్ అయినప్పటికీ కొత్త రిక్రూట్మెంట్ లేక కార్మికులపై పని భారం పెంచుతూ విపరీతమైన కిలోమీటర్లు పెంచుతు, అధికారుల ఇష్టం వచ్చినట్టు ఇ పీ.కే తేవాలని, లక్షే లక్ష్యం అనే నినాదంతో కార్మికులని కంటిమీద కునుకు లేకుండా కండక్టర్ డ్రైవర్లని మరి మెకానిక్లని ఇబ్బంది పెడుతున్నారని అధికారుల రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు చనిపోతున్నారు చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమ్మె డిమాండ్లని పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ ప్రభుత్వాన్ని మేనేజ్మెంట్ ను కోరుతున్నాం లేని యెడల మే 7 నుండి జరుగు సమ్మె యదావిధిగా జరుగుతుందని స్పష్టం చేశారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు : కలెక్టర్

## - ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కుల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో గృహ నిర్మాణ శాఖ, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రత్యేక అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ

ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరగేలా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా మరియు సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా నిజంగా అవసరమైన ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు లక్ష్యాల వారీగా నిర్దేశించుకొని అర్హుల ఎంపికను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనలో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సజావుగా సర్వే చేయాలని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా..అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు.

అలాగే సర్వే చేసిన వివరాల పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. పరిశీలన చేసే క్రమంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకూడదని, సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేయడం జరుగుతుందని ఏదేని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

గ్రామాల వారీగా పరిశీలన పూర్తి కాగానే మొదటి విడత లో ఎంపిక చేసిన అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నోటీసు బోర్డులో



ప్రదర్శించాలని వెల్లడించారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తక్షణమే నిర్మాణం చేపట్టేలా అవగాహన కల్పించాలని అన్నారు. విడతల వారిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం కృషి

## : రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : ఇకనుంచి పార్టీ కమిటీ లే అని నిర్ణయాల్లో కీలక పాత్ర వహిస్తాయని ఫిషరీస్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ల ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫిషరీ స్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ లు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కోసం సైనికుల పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు మండల కమిటీలో బ్లాక్ కమిటీలో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేసేందుకు అగ్రనాయకత్వం రూట్ మ్యాప్ ను ఖరారు చేసిందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తూనే మహిళలు, యువతకు పదవులలో పెద్దపీట వేయాలని అధిష్టానం నిర్ణయించడం జరిగిందన్నారు. ఇకపై పార్టీ కమిటీ అన్ని నిర్ణయాల్లో కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. మండల, బ్లాక్ కమిటీలే ఇకపై పార్టీలో క్రియాశీలక పాత్ర వహిస్తాయని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత



బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి అన్నారు. మే 13 నుంచి 20 వరకు మండల స్థాయి సమావేశాలు ఉంటాయన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలని అందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, నాయకులు మల్లేశం, రిజ్వాన్, ఉదయ్, శ్రీనివాస రావ్ ,కృష్ణ, సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టికాలను వేసిన పశువైద్యాధికారులు

రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలోని పిప్పడ్ పల్లి, నాగన్ పల్లి గ్రామాలలో గాలికుంటు వ్యాధి సోకకుండా శనివారం పలు ఆవులు,ఎద్దులు,లేగా దూడలు,గేదెలకు పశు వైద్యాధికారులు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగింది, ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ... తమ పశువులు,జంతువులకు ఎటువంటి వ్యాధులు సోకిన వెంటనే పశు వైద్యాధికారులను సంప్రదించి వాటి నుండి కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పాండ్యన్,ఓఎస్ ఏంఎ ఘూని , గోపాల మిత్రలు, కె.బాబయ్య, శివకుమార్,సుఖేశ్ పాల్ ఎల్ఎస్ఏ, రైతులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక మాతకు బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని పెద్దాపురం గ్రామంలో శ్రీ రేణుక మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా శనివారం నాడు పసుపు కొట్టం మరియు ఎల్లమ్మ తల్లి బోనాలు, గ్రామంలోని మహిళలందరూ భారీ ఎత్తున ఎల్లమ్మ తల్లి బోనాలను అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించి తమ యొక్క మొక్కలు తీర్చుకోవడం జరిగింది. అనంతరం ఎల్లమ్మ జీవిత చరిత్ర ఒగ్గు కథ నిర్వహించడం జరిగింది. ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న సదాశివపేట మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ లకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన అతిథులకు శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను

## సత్కరించిన మండల విద్యాధికారి




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి శనివారం నాడు మండల వనరుల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. జి.ప.ఉ.పా కోనాపూర్ పాఠశాల విద్యార్థి సి. దుర్గాప్రసాద్ 551 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, జి.ప.ఉ.పా ఆత్మకూరు విద్యార్థిని జి.చందన, జి.ప.ఉ.పా ఆరూరు విద్యార్థిని టి.వాసిన్ ఫాతిమా 545 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. జీ.యన్.హెచ్.యస్ విద్యార్థిని గీతా లత 543 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యన్.శంకర్ మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయన్నారు. చాలా మంది విద్యార్థులు మెరువైన ప్రతిభ కనబరిచారని తెలియజేశారు. విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సుధాకర్, జీ.యన్.హెచ్.యస్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్, జి.ప.ఉ.పా ఆరూర్ ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. సదాశివపేట మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించిన అన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులకు మండల పక్షాన మండల విద్యాధికారి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# డిజైర్ సొసైటీలో అట్టహాసంగా ప్రారంభమైన సమ్మర్ క్యాంప్

## - ముఖ్య అతిథులుగా హాజరైన యుఎస్ కౌన్సిల్ జెనరల్ జెనీఫర్ లార్సన్, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్




జిన్నారం మేజర్ న్యూస్ : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని డిజైర్ సొసైటీలో సమ్మర్ క్యాంపును యూఎస్ కౌన్సిల్ జనరల్ జెనీఫర్ లార్సన్, ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఆర్పి పట్నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని శనివారం ప్రారంభించారు. సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు మొదటి రోజు మ్యాజిక్ షో మ్యూజికల్ చైర్స్ ఫ్యాషన్ షో క్రాఫ్ట్ షోలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని ముఖ్య అతిథులు తెలిపారు. నగరానికి చెందిన పలు సంస్థల ప్రతినిధులు క్యాంపు నిర్వహణకు విరాళాలు అందజేశారు. కార్య క్రమంలో డాక్టర్లు రాజ్ కుమార్, సునీల్ కుమార్, పలు కార్పోరేట్ సంస్థల ప్రతినిధులు, మహిళలు, బాధిత చిన్నారులు, సొసైటీ నిర్వాహకులు, పాల్గొన్నారు.

# రంగనాయక సాగర్ లో  ఇద్దరు గల్లంతు

## ◆ సంఘటనా స్థలాన్ని సందర్శించిన సిద్ధిపేట ఏసిపి మధు






సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల  రంగనాయక సాగర్ లో శనివారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు విషాదం  నెలకొంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈత గురించి వచ్చిన ఇద్దరు గల్లంతైనట్లు తెలిపారు.ఇద్దరు గల్లంతు కాగా ఒకరి మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. వరంగల్ నివాసులైన రెండు కుటుంబాలు హైదరాబాద్ కు వెళ్తూ మార్గమధ్యలో రంగనాయక సాగర్ లో ఈత కొడుదామని కుటుంబ సమేతంగా ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు మెహరాజ్ తండ్రి యాకుబ్ బాబా వయస్సు 13 సంవత్సరాలు, 8 వ తరగతి విద్యార్థి,అర్బాజ్ తండ్రి యజాజి అలీ , వయస్సు 15 సంవత్సరాలు,
8 వ తరగతి విద్యార్థి ఇద్దరు గల్లంతైనట్లు తెలిపారు. మెహరాజ్ తండ్రి యాకోబు బాబా మృతదేహంను నీటిలో నుండి బయటకు తీయడం జరిగిందన్నారు. అర్బాజ్ మృతదేహం గురించి చిన్నకోడూరు  పోలీసు బృందం మరియు సిద్దిపేట ఫైర్ సిబ్బంది ఆచూకీ గురించి గజ ఈతగాళ్లతో సహాయంతో మృతదేహం గురించి వెతుకుతున్నట్లు చెప్పారు.విషయం తెలుసుకున్న సిద్ధిపేట ఏసిపి మధు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం ఎలా జరిగిందో అరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

# బాధిత కుటుంబానికి   చెక్కును అందజేసిన పోలీస్ కమీషనర్.అనురాధ

◆ కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అండ. ◆ బెనిఫిట్స్ త్వరలోనే అందజేస్తాం ◆ అనారోగ్యం తో మరణించిన ◆ ఏ ఆర్ కానిస్టేబుల్.డివిఆర్ రాజు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: 2024 డిసెంబర్ నెలలో అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ డివిఆర్ రాజు కుటుంబ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున  అందవలసిన బెనిఫిట్స్ లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత నుండి వచ్చిన 8 లక్షలు చెక్కులను కుటుంబ సభ్యులకు  శనివారం రోజున పోలీస్ కమీషనర్ అనురాధ అందజేశారు.అనంతరం  బాధితుని కుటుంబ ఆర్థిక పరిస్థితి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి పైసను జాగ్రత్తగా పిల్లల పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా  సిపి  మాట్లాడుతూ విధినిర్వహణలో మృతి చెందిన పోలీస్  కుటుంబ సభ్యులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.రాజు   కుటుంబ సభ్యులకు రావలసిన మరికొన్ని బెనిఫిట్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపి



రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, బి సూపరిండెంట్ అలీషా  పలుషా నిమ్మల, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు సేకరించాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కొల్చారం మేజర్ న్యూస్:మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో  వరి ధాన్యం కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్ కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్  ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత ఎంపీడీవో ఇతర అధికారులతో కలిసి
కలెక్టర్ పరిశీలించారు.  ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు . ఐకేపీ, కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి దాకా సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్. సూచించారు. నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐకేపీ, డీసీఎంఎస్, ప్యాక్స్, ఆద్వర్యంలో ఇప్పటి దాకా 2715 మంది రైతుల నుంచి 53,602 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. మొత్తం రూ. 28కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో వేశామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ టాపర్లను అభినందించిన మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బొల్లారం పబ్లిక్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులను మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం మున్సిపాలిటీకే గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా టాపర్లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రభు కుమార్, డైరెక్టర్ సువర్ణ, ఉపాధ్యాయులు కవిత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజు యువ వికాసం దరఖాస్తులపై సమీక్ష సమావేశం




మద్దూర్/మేజర్ న్యూస్ : రాజీవ్ యువ వికాసం దరఖాస్తులపై మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతనగా వివిధ బ్యాంకుల అధికారులతో  సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మద్దూర్ టీజీబీవీ బ్యాంక్ మేనేజర్, బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మద్దూర్ దూల్మిట్ట మండలాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ రాధిక హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా చేసుకున్న దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రామ్మోహన్, దూల్మిట్ట ఎంపీడీవో వీర రాజు,  మద్దూర్ టీజీబీవీ బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ సీజ్




మునిపల్లిః అక్రమంగా టిప్పర్ లో  ఇసుకను  తరలిస్తున్న  టిప్పర్ మునిపల్లి పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బ్యాతోల్ నుంచి బీదర్ కుఅక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమాచారం రావడంతో మునిపల్లి పోలీసులు మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద  శనివారం ఉదయం 7. గంటల సమయం లో వాహనాల తనిఖీలు చేపట్టారు.  తనిఖీలు చేస్తున్న క్రమంలో ఇసుక లోడ్ తో వస్తున్న టిప్పర్ ఆపి తనిఖీ  చేయగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసి పీఎస్ కు తరలించారు.  విచారించగా బ్యాతోల్ నుంచి తీసుకవచ్చి బీదర్ లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు  టిప్పర్ డ్రైవర్, మేరాజు షా  ఓనర్  టిప్పర్ యజమాని ఎండి ఆసిఫ్ ఖాన్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

# తెలంగాణ కాలనీలో జోరుగా అక్రమ నిర్మాణాలు



జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 27 తెలంగాణ కాలనీలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.అక్రమార్కులు రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలు చేపడుతున్నారని స్థానికులు వాపోయారు.రెవెన్యూ యంత్రాంగం తూతూ మంత్రంగా కాకుండా అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.